Registered No. HSE/49. [Price : Rs.3-00 Paise

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 27] AMARAVATI, MONDAY, 22nd JULY, 2019.

### ANDHRA PRADESH BILLS

### ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 22nd July, 2019.

### L. A. Bill No. 27 of 2019

**A BILL TO CONSTITUTE ANDHRA PRADESH STATE COMMISSION FOR BACKWARD CLASSES OTHER THAN SCHEDULED CASTES AND SCHEDULED TRIBES IN THE STATE OF ANDHRA PRADESH AND TO PROVIDE FOR MATTERS CONNECTED THEREWITH OR INCIDENTIAL THERETO.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth Year of the Republic of India, as follows:

### CHAPTER - I

### PRELIMINARY

1. (1) This Act may be called the Andhra Pradesh Commission for Backward Classes other than Scheduled Castes and Scheduled Tribes in the State of Andhra Pradesh Act, 2019. Short title, Extent and Commencement.

(2) It extends to the whole of the State of Andhra Pradesh.

(3) It shall come into force on such date as the State Government may, by notification in the Andhra Pradesh Gazette, appoint:

Definitions.

**2.** In this Act, unless the context otherwise requires, -

a) "Backward Classes" for the purpose of this Act, means such Backward Classes of citizens of Andhra Pradesh other than the Scheduled Castes and the Scheduled Tribes as may be specified by the State Government in the lists;

b) "Commission" means the Andhra Pradesh State Commission for Backward Classes constituted under Section 3;

c) "Government" means the State Government of Andhra Pradesh.

d) "Lists" means lists prepared by the Government from time to time for the purposes of making provision for reservation for admissions into educational institutions and for appointments to posts / services, in favour of the Backward Classes of citizens which, in the opinion of the Government, are not adequately represented under the Government and in any local authority or other authority in the State;

e) "Member" means a member of the Commission and includes the Chairperson.

f) "Notification" means a notification published in the Andhra Pradesh State Gazette and the word 'notified' shall be construed accordingly;

g) "Prescribed" means prescribed by rules made under this Act.

## CHAPTER - II

## ANDHRA PRADESH STATE COMMISSION FOR BACKWWARD CLASSES

Constitution of Andhra Pradesh State Commission for Backward Classes.

**3.** (1) The Government shall constitute a permanent body to be known as the Andhra Pradesh State Commission for Backward Classes to exercise the powers conferred on and to perform the functions assigned to it under this Act.

(2) The Commission shall consist of the following Members nominated by the Government.

a) A Chairperson who is or has been a Judge of High Court;

b) A Social Scientist;

c) Two persons who have special knowledge in matters relating to Backward Classes; and

d) A Member-Secretary who shall be an Officer of the Government in the rank of Secretary to Government.

4 (1) The Commission Constituted under this Act Shall be a permanent body. The Chairperson and members so appointed shall hold such office for a term of three years from the date of assumption of office. Tenure of the Commission.

(2) The Government shall take steps three months prior to the expiry of the tenure of the chairperson and members and in the event of the appointments not being made before expiry of such tenure, the existing composition of the commission would continue to hold the office until such time the appointments are made, to ensure that the Commission functions permanently and continuously, as a Body.

5 (1) The Government shall nominate Chairperson and Members for a term of three (3) years. Terms and Conditions.

(2) The Chairperson and Members of the Commission shall be accorded a suitable status by a specific order of the Government.

(3) The salaries and allowances payable to and the other terms and conditions of service of the Chairperson and Members shall be such as may be prescribed.

(4) The Chairperson and Members shall not publish or communicate to the Press / Electronic Media on any policy matter which Government is expected to act upon and shall not release any proceedings of the Commission.

(5) A Member may, by writing under his/her hand addressed to the Government, resign from the Office of Chairperson or Member, as the case may be, at any time;

(6) The Government may remove a person from the Office of Chairperson and Member, if that person:

(a) becomes an un-discharged insolvent;

(b) is convicted and sentenced to imprisonment for an offence which in the opinion of the Government involves moral turpitude;

(c) becomes of unsound mind and stands so declared by a competent court;

(d) refuses to act or becomes incapable of acting;

(e) without obtaining leave of absence from the Commission, absents himself / herself from three consecutive meetings of the Commission;

(f) has, in the opinion of the Government, so abused the position of Chairperson or Member as to render that person's continuance in office is detrimental to the interests of the Backward Classes or the public interest:

Provided that no person shall be removed under this clause until that person has been given an opportunity of being heard in the matter.

(7) Any vacancy that arises due to the reasons mentioned in sub-section (5) and (6) above or the other, shall be filled by the Government immediately.

Officers and Other employees of the Commission.

6. (1) The Government shall provide the Commission with such officers and employees as may be necessary for the efficient performance of the functions of the Commission.

(2) The salaries and allowances payable to and the other terms and conditions of service of the Officers and other employees appointed for the purpose of the Commission shall be such as may be prescribed from time to time.

Salaries and Allowances.

7. The salaries and allowances payable to the Chairperson and Members and the administrative expenses, including salaries, allowances and pensions payable to the officers and other employees referred to in Section 6 shall be paid out of the grants referred to in sub-section (1) of section 13.

Invalidation of proceedings.

8. No act or proceeding of the Commission shall be invalid on the ground merely of the existence of any vacancy or defect in the constitution of the Commission.

Regulation of procedure.

9. (1) The Commission shall function on regular basis.

(2) The Commission may regulate its own procedure by framing regulations governing its proceedings including quorum.

(3) All orders and decisions of the Commission shall be authenticated by the Member Secretary or any other officer of the Commission duly authorized by the Member Secretary in this behalf.

(4) The Commission may hold Public Hearings at different locations as the Commission deems fit.

## CHAPTER - III

## FUNCTIONS AND POWERS OF THE COMMISSION

Functions of the Commission

10. **Functions of the Commission:**

(1) The Commission shall examine requests for inclusion of any class of citizens as a Backward Class in the lists and hear complaints of over-inclusion or under-inclusion of any Backward Class in such list and tender such advice to the Government as it deems appropriate;

(2) The Commission shall examine and make recommendations on any other matter relating to the Backward Classes that may be referred to it by the Government from time to time;

(3) The Commission shall enquire into specific complaints with respect to the non-observance of the rule of reservation in the admissions into educational institutions and also reservation of appointments to posts / services under the Government and other local authority or other authority in the State, as applicable to the listed Backward Classes and furnish its report to the Government.

(4) To make periodic survey about socio, economic and educational conditions of Backward Classes and also to cause and conduct research studies.

(5) To make necessary recommendations periodically to formulate policies and schemes for the upliftment of Backward Classes.

(6) To submit report and make recommendations in matters referred by the State Government, where the decisions need to be taken by the Government of India.

(7) To evaluate the levels of development and progress among Backward Classes through the policy of reservation and welfare programs of the Government.

(8) It shall be the duty of the Commission:

a) To make in such reports, the recommendations, as to the measures that should be taken by the State for the effective implementation of those safeguards and other measures for the protection, welfare and socio-economic development of the socially and educationally Backward Classes; and

(b) To discharge such other functions in relation to the protection, welfare and development and advancement of the socially and educationally Backward Classes as the Government may specify, subject to the provisions of any law made by the Legislature.

(9) The Commission shall enquire into specific complaints with respect to the issue of Caste Certificates as applicable to the listed Backward Classes and furnish its report to the Government.

(10) The Commission from time to time shall undertake, a study analysis to distinguish the communities among Backward Classes as Most Backward Classes based on social, educational and economic backwardness after framing such parameters relevant for the purpose.

(11) To make necessary recommendations in all the matters relating to safeguards provided to the Most Backward Classes.

(12) To investigate into various kinds of atrocities, social boycott against the Backward Classes, referred to, by the Government.

Powers of the Commission.

**11.** (1) The Commission shall, while performing its functions under Section 10 have all the powers of a Civil Court trying a suit and in particular in respect of the following matters namely :

a) Summoning and enforcing the attendance of any person from any part of State and examining him / her on oath;

b) The Commission shall have the powers to requisition such information, document and such assistance as may be required from any Department of the Government, State Public Service Undertakings and autonomous bodies for the effective implementation of the provision of the Act.

c) Receiving evidence on affidavits;

d) Requisitioning any public record or copy thereof from any Court or Office;

e) Issuing Commissions for the examination of witnesses and documents;

f) Any other matter which may be prescribed from time to time.

(2) The Commission may engage any technical / subject experts as may be required in the interest of welfare of Backward Classes and for preparation of special recommendations and pay such remuneration as may be fixed with prior approval of the Government.

Periodic revision of list.

**12.** (1) The Government may at any time and shall, at the expiration of ten years from the coming into force of this Act and every succeeding period of ten years thereafter, undertake revision of the lists with a view to excluding from such lists those classes who have ceased to be Backward Classes or for including in such lists new Backward Classes.

(2) The Government shall while undertaking any revision referred to in sub-section (1) consult the Commission.

## CHAPTER - IV

## FINANCE, ACCOUNTS AND AUDIT

Grants by Government.

**13.** (I) The Government shall, after due appropriation made by the Legislature of the State by law in this behalf, pay to the Commission by way of Grants such sums of money as the Government may think fit for being utilized for the purpose of this Act. The Assistant Secretary, Office of the Commission shall act as the Drawing and Disbursing Officer to meet the expenditure of the Commission from out of the Grants provided by Government.

(2) The Commission may spend such sums as it thinks fit for performing the functions under this Act and such sums shall be treated as expenditure payable out of the Grants referred to in sub-section (1).

**14.** (1) The Commission shall maintain proper accounts and other relevant records and prepare an annual statement of accounts in such form as may be prescribed from time to time by the Government in consultation with the Accountant General, Andhra Pradesh. Accounts and Audit.

(2) The accounts of the Commission shall be audited by the Accountant General, Andhra Pradesh at such intervals as may be specified by him and any expenditure incurred in connection with such audit shall be payable by the Commission to the Accountant General, Andhra Pradesh.

(3) The Accountant General, Andhra Pradesh and any person appointed by him in connection with the audit of the accounts of the Commission under this Act, shall have the same rights and privileges and the authority in connection with such audit as the Accountant General, Andhra Pradesh generally has in connection with the audit of Government Accounts and in particular shall have the right to demand and production of books, accounts, connected vouchers and other documents and papers, and to inspect any of the offices of the Commission.

**15.** The Commission shall prepare in such form and at such time for each financial year as may be prescribed from time to time its annual report giving a full account of its activities during the previous financial year and forward a copy thereof to the Government. Annual Report.

**16.** The Government shall cause the annual report together with a memorandum of action taken on the advice tendered by the Commission under Section 10 and the reasons for the non-acceptance, if any, of any such advice and the audit report to be laid as soon as may be after they are received before the Legislative Assembly. Annual Report and Audit Report to be laid before the Legislature of the State.

## CHAPTER - V

## MISCELLANEOUS

**17.** The Chairperson, Members and Employees of the Commission shall be deemed to be public servants within the meaning of Section 21 of the Indian Penal Code. Public Servants. Central Act No.45 of 1860.

**18.** (1) The Government may, by notification in the Official Gazette, make rules for carrying out all or any of the provisions of this Act. Power to make rules.

(2) In particular and without prejudice to the generality of the foregoing powers such rules may, provide for all or any of the following matters, namely:

a) Salaries and allowances payable to and the other terms and conditions of service of the Chairperson and Members under sub-section (3) of Section-5 and of officers and other employees under sub-section (3) of Section-6;

b) The form in which the annual statement of accounts shall be maintained under sub-section (1) of Section 14;

c) The form and the time of which the annual report shall be prepared under Section 15;

d) Any other matter which is required to be prescribed from time to time.

(3) Every rule made under this Act shall, immediately after it is made, be laid before the Legislature of the State, if it is in session and if it is not in session, in the session immediately following for a total period of fourteen days which may be comprised in one session or in two successive sessions and if, before the expiration of the session in which it is so laid or the session immediately following the Legislative Assembly agrees in making any modification in the rule or in the annulment of the rule, the rule shall, from the date on which the modification or annulment is notified, have effect only in such modified form or shall stand annulled as the case may be so, however, that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under that rule.

Power to remove difficulties

19. (1) If any difficulty arises in giving effect to the provisions of this Act, the Government may by order publish in the Official Gazette and make provisions not inconsistent with the provisions of the Act as appear to them to be necessary or expedient for removing the difficulty.

(2) Every order made under this section shall, as soon as may be after it is made, be laid before the Legislative Assembly.

Repeal and Savings.
Act No.20 of 1993.
Act No. 1 of 1891.

20. (1) The Andhra Pradesh Commission for Backward Classes Act, 1993 is hereby repealed.

(2) The provisions of sections 8 and 18 of the Andhra Pradesh General Clauses Act, 1891 shall apply with regard to the effect of repeal.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government's commitment towards the upliftmentand empowerment of Backward Classes is so strong that the Government proposes a strong BC Commission which functions on permanent basis in a transparent and objective manner.

The new policy enables continuous functioning of the Commission without break.

The Mandate of the BC Commission has been broadened covering all the issues related to the empowerment and development of Backward Classes. The issues vary from issuance of Caste Certificates, Change of Group, periodical identification of most backward among the Backward Classes for regrouping the Most Backward Classes. The new policy evolves a new role to the BC Commission by taking up issues like atrocities on Backward Classes.

The introduction of new Act would enhance the confidence of the Backward Classes in the Governance and would provide sufficient safeguards to the Backward Classes in all fields.

Therefore, this Bill.

**M. SANKARANARAYANA,**
**MINISTER FOR BACKWARD CLASSES WELFARE.**

## FINANCIAL MEMORANDUM

The proposal pertains to bringing out a new Act of AP State Commission for Backward Classes, 2019 duly repealing the existing Act for overall development and benefit of Backward Classes.

Under Clause 13 (1) - Grants by Government in Chapter 4, Finance, Accounts and Audit, the Government shall, after due appropriation made by the Legislature of the State by law in this behalf, pay to the Commission by way of grants such sums of money as the Government may think fit for being utilized for the purpose of this Act. The Government have provided Rs. 1,49,94,000/- to AP BC Commission for the Financial Year 2019-20.

**M. SANKARANARAYANA,**
**MINISTER FOR BACKWARD CLASSES WELFARE.**

## MEMORANDUM UNDER DELEGATED LEGISLATION

Clauses 1(3), 18 and 19 of the Bill authorizes the Government to issue notifications or to make rules in respect of matters specified therein and generally to carry out the purposes of the Act. All such rules so made or notifications issued which are intended to cover the matters mostly procedural in nature or to be laid on the table of the Legislature of the State and will be subject to any modifications made by the State Legislature. The above provisions of the bill regarding delegated legislation are thus of normal type and are mainly intended to cover matters of procedure.

**M. SANKARANARAYANA,**
**MINISTER FOR BACKWARD CLASSES WELFARE.**

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLAVIE ASSEMBLY

The Andhra Pradesh Commission for Backward Classes other than Scheduled Castes and Scheduled Tribes in the State of Andhra Pradesh Act, 2019, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**M. SANKARANARAYANA,**
**MINISTER FOR BACKWARD CLASSES WELFARE.**

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/c.)

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, జూలై 22వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 27వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో అనుసూచిత కులములు, అనుసూచిత జనజాతులు కానట్టి వెనుకబడిన తరగతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషను ఏర్పాటుచేయుటకైన, అందుకు సంబంధించిన లేక దానికి ఆనుషంగికమైన విషయములను నిబంధించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

### అధ్యాయము - 1

### ప్రారంభిక

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్‌లో అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతులు కానట్టి వెనుకబడిన తరగతుల కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషను చట్టము, 2019 అని పేర్కొన వచ్చును. *సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.*

(2) ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంతటికీ విస్తరించును.

(3) ఇది, రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

2. ఈ చట్టములో, సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,- *నిర్వచనములు.*

(ఎ) ఈ చట్టము నిమిత్తము "వెనుకబడిన తరగతులు" అనగా రాష్ట్ర ప్రభుత్వ జాబితాలలో నిర్దిష్టపరచునట్టి అనుసూచిత కులములు, అనుసూచిత జనజాతులు కానట్టి ఆంధ్రప్రదేశ్ పౌరులలో అట్టి వెనుకబడిన తరగతులు అని అర్థము;

(బి) "కమీషను" అనగా 3వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమీషను అని అర్థము;

(సి) "ప్రభుత్వము" అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము అని అర్థము;

(డి) "జాబితాలు" అనగా ప్రభుత్వ అభిప్రాయములో ప్రభుత్వ సర్వీసులలో గాని లేదా ఏదేని స్థానిక సంస్థల లేదా రాష్ట్రములోని ఇతర ప్రాధికారముల సర్వీసులలో గాని తగినంత ప్రాతినిధ్యములేని వెనుకబడిన తరగతుల పౌరులకు అనుకూలముగా విద్యా సంస్థలలో ప్రవేశము కొరకు, పదవులలో నియామకము కొరకు రిజర్వేషన్లు కల్పించు ప్రయోజనముల కొరకు ప్రభుత్వముచే ఆయా సమయములందు తయారుచేయబడు జాబితాలు అని అర్థము;

(ఇ) "సభ్యుడు" అనగా కమీషను సభ్యుడు అని అర్థము. ఇందు ఛైర్‌పర్సన్ చేరి ఉండును;

(ఎఫ్) "అధిసూచన" అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గెజెటులో ప్రచురించిన అధిసూచన అని అర్థము మరియు "అధిసూచిత" అను పదమును తదనుసారముగా అన్వయించుకొనవలెను;

(జి) "విహితపరచబడిన" అనగా ఈ చట్టము క్రింద నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము.

## అధ్యాయము - 2

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమీషను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమీషనును ఏర్పాటు చేయుట.

3. (1) ఈ చట్టము క్రింద ఒసగబడిన అధికారములను వినియోగించుటకు, అప్పగించబడిన కృత్యములను నిర్వర్తించుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమీషను అనబడు శాశ్వత నికాయము నొకదానిని ప్రభుత్వము ఏర్పాటు చేయవచ్చును.

(2) కమీషను, ప్రభుత్వము నామనిర్దేశము చేసిన ఈ క్రింది సభ్యులతో కూడి ఉండును:-

(ఎ) ఛైర్‌పర్సన్ ఇతను ఉన్నత న్యాయస్థానపు న్యాయమూర్తిగా వుండవలెను.

(బి) సాంఘిక విజ్ఞానవేత్త;

(సి) వెనుకబడిన తరగతులకు సంబంధించిన విషయములలో ప్రత్యేక పరిజ్ఞానము కలిగిన ఇద్దరు వ్యక్తులు;

(డి) ప్రభుత్వ కార్యదర్శి హోదాలో ఉన్న ప్రభుత్వాధికారి అయిన సభ్య - కార్యదర్శి.

కమీషను కాలావధి.

4. (1) ఈ చట్టము క్రింద ఏర్పాటు చేయబడిన కమీషను ఒక శాశ్వత నికాయము. ఛైర్‌పర్సన్ మరియు సభ్యులుగా నియమించబడినవారు పదవిని స్వీకరించిన తేదీ నుండి మూడు సంవత్సరముల కాలావధిపాటు పదవియందుండవలెను.

(2) ఛైర్‌పర్సన్ మరియు సభ్యుల పదవీ కాలావధి ముగియుటకు మూడు మాసములకు ముందుగా ప్రభుత్వము చర్యలను తీసుకొనవలెను మరియు అట్టి కాలావధి ముగియుటకు ముందుగా నియామకములు చేయబడని సందర్భములో ఒక శాశ్వత మరియు నిరంతర నికాయముగా కమీషను పని చేసేటట్లు చూడడానికై నియామకములు చేయబడు అట్టి సమయము వరకు ప్రస్తుతమున్నట్టి కమీషను ఏర్పాటు పదవిలో కొనసాగవలెను.

షరతులు మరియు నిబంధనలు.

5. (1) ప్రభుత్వము ఛైర్‌పర్సన్ మరియు సభ్యులను మూడు (3) సంవత్సరముల కాలావధికి నామనిర్దేశము చేయవలెను.

(2) కమీషను ఛైర్‌పర్సన్ మరియు సభ్యులకు ప్రభుత్వ ప్రత్యేక ఉత్తరువు ద్వారా తగిన హోదా ఈయబడవలెను.

(3) ఛైర్‌పర్సన్ మరియు సభ్యుల ప్రయోజనముల నిమిత్తము నియమించబడిన అధికారులకు మరియు ఇతర ఉద్యోగులకు చెల్లించవలసిన జీతములు, బత్తెములు మరియు వారి సేవా షరతులు విహితపరచినట్లుగా ఉండవలెను.

(4) ఛైర్‌పర్సన్ మరియు సభ్యులు, ప్రభుత్వము వ్యవహరించుటకు ఆశించిన ఏదేని విధానపరమైన విషయమును వార్తా పత్రికలకు/ఎలక్ట్రానిక్ మీడియాకు ప్రకటించరాదు లేదా తెలియజేయరాదు. మరియు కమీషను యొక్క ఏవేని ప్రొసీడింగులను విడుదల చేయరాదు.

(5) ఒక సభ్యుడు అతడు/ఆమె స్వదస్తూరీతో ప్రభుత్వమునకు వ్రాయుటద్వారా ఛైర్‌పర్సన్ లేక సందర్భానుసారముగా సభ్యుని పదవికి ఎప్పుడైననూ రాజీనామా చేయవచ్చును.

(6) ప్రభుత్వము, సభ్యుని పదవినుండి ఒక వ్యక్తిని, అతడు---

(ఎ) అనున్ముక్త దివాలాదారైనచో;

(బి) ప్రభుత్వాభిప్రాయములో నీతి బాహ్యతతో కూడిన అపరాధమునకు దోషస్థాపితుడై, కారావాస శిక్షకు గురిఅయినచో;

(సి) మతిస్థిమితము లేనివాడైయుండి అట్లని సమర్థ న్యాయస్థానముచే ప్రఖ్యానింపబడిచనో;

(డి) వ్యవహరించుటకు నిరాకరించినచో లేక వ్యవహరించుటకు అశక్తుడైనచో;

(ఇ) హాజరుకాకుండుటకు కమీషను నుండి అనుమతిపొందకుండా దాని మూడు వరుస సమావేశములకు హాజరుకానిచో; లేక

(ఎఫ్) ప్రభుత్వ అభిప్రాయములో పదవిలో కొనసాగించుటవలన వెనుకబడిన తరగతుల హితములకు, లేక ప్రజాహితమునకు భంగకరముగా అట్టి ఛైర్‌పర్సన్ లేక సభ్యుని పదవిని దుర్వినియోగపరచినచో,

తొలగించవచ్చును:

అయితే, ఆ విషయములో అతనికి విన్నవించుకొనుటకు అవకాశమిచ్చిననే గాని ఏ వ్యక్తినీ ఈ ఖండము క్రింద తొలగించరాదు.

(7) పై (5) మరియు (6) లేదా ఇతర పరిచ్ఛేదములో పేర్కొనబడిన కారణముల వలన ఏర్పడు ఖాళీని ప్రభుత్వము వెంటనే భర్తీ చేయవలెను.

కమీషను యొక్క అధికారులు మరియు ఇతర ఉద్యోగులు.

6. (1) కమీషను కృత్యములను సమర్థవంతముగా నిర్వహించుటకు అవసరమగునట్టి అధికారులను, ఉద్యోగులను ప్రభుత్వము దానికి ఏర్పాటు చేయవచ్చును.

(2) కమీషను ప్రయోజనముల నిమిత్తము నియమించబడిన అధికారులకు మరియు ఇతర ఉద్యోగులకు చెల్లించవలసిన జీతములు, బత్తెములు మరియు వారి సేవా షరతులు ఆయా సమయములందు విహితపరచబడినట్లుగా ఉండవలెను.

జీతములు మరియు బత్తెములు.

7. ఛైర్‌పర్సన్‌కు, సభ్యులకు చెల్లించవలసిన జీతములను, బత్తెములను మరియు 6వ పరిచ్ఛేదములో పేర్కొనిన అధికారులకు, ఇతర ఉద్యోగులకు చెల్లించవలసిన జీతములు, బత్తెములు మరియు పింఛనుతో సహా పాలనా వ్యయములను 13వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లో పేర్కొనిన గ్రాంట్లనుండి చెల్లించవలెను.

ప్రొసీడింగులు శాసనమాన్యతను కోల్పోవుట.

8. కమీషను యొక్క ఏదేని చర్య లేదా ప్రొసీడింగు, ఏదేని ఖాళీ లేదా కమీషను ఏర్పాటులో లోపం ఉన్నదను కారణముచేత మాత్రముననే శాసనమాన్యతను కోల్పోదు.

క్రమబద్ధము చేయబడవలసిన ప్రక్రియ.

9. (1) కమీషను రెగ్యులర్ ప్రాతిపదికన పనిచేయవలెను.

(2) కమీషను, కోరమ్‌ను నిలబెట్టుట ద్వారా తన సొంత కార్యవిధానమును క్రమబద్ధం చేయవలెను.

(3) కమీషను యొక్క అన్ని ఉత్తరువులు మరియు నిర్ణయములు, ఇందు నిమిత్తము సభ్య కార్యదర్శిచే తగురీతిగా అధికారమీయబడిన సభ్య కార్యదర్శి లేదా ఎవరేని ఇతర అధికారిచే అధిప్రమాణీకరించబడవలెను.

(4) కమీషను యుక్తమని భావించిన వివిధ ప్రదేశాలలో పబ్లిక్ విచారణలను అది చేపట్టవచ్చును.

## అధ్యాయము - 3

## కమీషను కృత్యములు మరియు అధికారములు

కమీషను కృత్యములు.

10. (1) కమీషను, వెనుకబడిన తరగతులవారి జాబితాలలో చేర్చుకోవలసినదని ఏదేని తరగతికి చెందిన పౌరుల నుండి వచ్చిన అభ్యర్థనలను పరిశీలించవలెను. మరియు అట్టి జాబితాలలో ఏదేని వెనుకబడిన తరగతిని హెచ్చుగా చేర్చుట లేక తగ్గుగా చేర్చుటపై వచ్చిన ఫిర్యాదులను ఆకర్ణించవలెను, మరియు తాము సముచితమని భావించినట్టి సలహాను ప్రభుత్వమునకు ఈయవలెను.

(2) ప్రభుత్వము, ఆయా సమయములందు నిర్దేశించునట్టి వెనుకబడిన తరగతులకు చెందిన ఏదేని ఇతర విషయమును కమీషను పరిశీలించి, సిఫారసులను చేయవలెను.

(3) జాబితాలో చేర్చబడిన వెనుకబడిన తరగతుల వారికి వర్తింపవలసిన విధముగా, రాష్ట్రములో విద్యా సంస్థలలో ప్రవేశమునకు రిజర్వేషను నియమాన్ని పాటించక పోవటాన్ని మరియు ప్రభుత్వము ఇతర స్థానిక ప్రాధికార సంస్థ లేక రాష్ట్రములోని ఇతర ప్రాధికార సంస్థ క్రింద గల పదవుల/సేవలలోని నియామకముల రిజర్వేషను నియమాన్ని పాటించక పోవడానికి సంబంధించిన నిర్దిష్టమైన ఫిర్యాదుల విషయములో కమీషను పరిశీలన జరుపవలెను మరియు ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించవలెను.

(4) వెనుకబడిన తరగతుల యొక్క సాంఘిక, ఆర్థిక మరియు విద్యాపరమైన పరిస్థితుల గురించి కాలానుగుణ సర్వేను చేయవలెను మరియు పరిశోధక అధ్యయనాలను కూడా చేయవలెను మరియు నిర్వహించవలెను.

(5) వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి విధానాలను మరియు పథకములను రూపొందించడానికి నియత కాలికముగా అవసరమైన సిఫారసులను చేస్తుంది.

(6) భారత ప్రభుత్వము నిర్ణయము తీసుకొనవలసిన అవసరము ఉన్న యెడల రాష్ట్ర ప్రభుత్వముచే నిర్దేశించబడిన విషయములలో నివేదికను సమర్పించుటకు మరియు సిఫారసులను చేయుటకు.

(7) ప్రభుత్వ రిజర్వేషను మరియు సంక్షేమ కార్యక్రమముల ద్వారా వెనకబడిన వర్గాలలో అభివృద్ధి మరియు పురోగతిని మదింపుచేయుటకు.

(8) కమీషను-

(ఎ) సామాజికముగా మరియు విద్యాపరముగా వెనుకబడిన తరగతుల సంరక్షణ, సంక్షేమము మరియు సామాజిక ఆర్థికాభివృద్ధి కొరకు అట్టి రక్షణలు మరియు ఇతర చర్యలను కట్టుదిట్టముగా అమలు చేయుటకై రాష్ట్ర ప్రభుత్వము తీసుకొనవలసిన చర్యల విషయమై అట్టి నివేదికలు, సిఫారసులను చేయుట; మరియు

(బి) శాసనమండలిచే చేయబడిన ఏదేని చట్టములోని నిబంధనలకు **లోబడి** ప్రభుత్వము నిర్దిష్టపరచునట్టి సామాజికముగా మరియు విద్యాపరముగా వెనుకబడిన తరగతుల పరిరక్షణ, సంక్షేమము మరియు అభివృద్ధి మరియు పురోగమనమునకు సంబంధించి అట్టి ఇతర కృత్యములను నిర్వర్తించుట విధియై యుండవలెను.

(9) కమీషను, జాబితాలోని వెనుకబడిన తరగతులకు వర్తింప చేయదగునట్లుగా కుల ధృవీకరణ పత్రములను జారీ చేయుటకు సంబంధించి నిర్దిష్టమైన ఫిర్యాదులను విచారించి తన నివేదికను ప్రభుత్వమునకు పంపించవలెను.

(10) చాలామటుకు వెనుకబడిన వర్గాలు సామాజిక, విద్యాపరమైన మరియు ఆర్థిక వెనుకబాటుతనంపై ఆధారపడి ఉన్నందున వెనుకబడిన వర్గాలలో సామాజిక వర్గాలను వేరుచేయు నిమిత్తము కమీషను ఆయా సమయములలో, అట్టి పరిధులను రూపొందించిన తరువాత ఒక అధ్యయన విశ్లేషణను చేపట్టవలెను.

(11) అత్యంత వెనుకబడిన వర్గాలకు కల్పించిన రక్షణలకు సంబంధించిన అన్ని విషయాలలో అవసరమైన సిఫారసులను చేయుటకు.

(12) ప్రభుత్వమునకు నిర్దేశించిన వెనుకబడిన వర్గాలపై వివిధ రకముల అఘాయిత్యములు, సాంఘిక బహిష్కరణలను ప్రభుత్వము దర్యాప్తు చేయుటకు.

కమీషను అధికారములు.

11. (1) కమీషను, 10వ పరిచ్ఛేదము క్రింద తన కృత్యములను నిర్వర్తిస్తూ, ఈ క్రింది విషయములకు సంబంధించి ముఖ్యముగా ఒక సివిలు కోర్టు దావాను విచారించుటకు గల అధికారములన్నింటిని కలిగియుండవలెను, అవేవనగా:-

(ఎ) రాష్ట్రములోని ఏ ప్రాంతము నుండి అయిననూ ఎవరేని వ్యక్తిని తప్పనిసరిగా హాజరు కమ్మని సమను చేయుటకు మరియు అతనిని/ఆమెను ప్రమాణము మీద పరీక్షించుట;

(బి) కమీషను, ఈ చట్టములోని నిబంధనలను కట్టుదిట్టముగా అమలుచేయుటకై ఏదేని ప్రభుత్వ శాఖ, రాష్ట్ర పబ్లిక్ సర్వీసు అధీన సంస్థలు మరియు స్వయంపాలక నికాయముల నుండి అవసరమగునట్టి సమాచారము, పత్రము మరియు సహాయమును కోరుటకు అధికారములను కలిగియుండవలెను.

(సి) అఫిడవిట్లపై సాక్ష్యము స్వీకరించుట;

(డి) ఏదేని న్యాయస్థానము లేక కార్యాలయము నుండి ఏదేని పబ్లికు రికార్డును లేదా దానియొక్క ప్రతిని కోరుట;

(ఇ) సాక్షులను, మరియు దస్తావేజులను పరీక్షించుటకై కమీషనులు జారీచేయుట;

(ఎఫ్) ఆయా సమయములందు నిర్దిష్టపరచబడునట్టి ఏదేని ఇతర విషయము.

(2) ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమము దృష్ట్యా అవసరమగునట్టి మరియు ప్రత్యేక సిఫారసులను తయారు చేయుటకు అవసరమైన ఏవైనా సాంకేతిక/విషయ నిపుణులను నియోగించుకొనవచ్చును మరియు ప్రభుత్వం ముందస్తు అనుమతితో నిర్ణయించబడునట్టి వేతనం చెల్లించవచ్చు.

జాబితా నియతకాలిక పునరీక్షణ.

12. (1) ఈ చట్టము అమలులోనికి వచ్చిన నాటి నుండి పది సంవత్సరములు ముగియు నాటికి మరియు అటు పిమ్మట తదుపరి వచ్చే ప్రతి పది సంవత్సరముల కాలావధికి వెనుకబడిన తరగతులు కాకుండా పోయిన వారి జాబితాలను తీసివేయుటకు లేదా కొత్త వెనుకబడిన తరగతుల జాబితాను చేర్చు దృష్టితో ప్రభుత్వము ఆయా సమయములందు అట్టి జాబితాల పునరీక్షణను చేపట్టవచ్చును మరియు చేపట్టవలెను.

(2) ప్రభుత్వము, ఉపపరిచ్ఛేదము (1)లో పేర్కొనిన ఏదేని పునరీక్షణను చేపట్టుటకు కమీషనుతో సంప్రదించవలెను.

## అధ్యాయము - 4

## ఆర్థిక విషయములు, లెక్కలు మరియు ఆడిటు

ప్రభుత్వ గ్రాంట్లు.

13. (1) ప్రభుత్వము ఈ విషయములో రాష్ట్ర శాసనమండలి శాసనము ద్వారా తన వినియోజనము చేసిన తరువాత, ఈ చట్టపు ప్రయోజనముల కొరకు తాము సబబని తలచునట్టి పైకపు మొత్తములను గ్రాంట్ల రూపములో కమీషనుకు చెల్లించవచ్చును. ప్రభుత్వముచే సమకూర్చబడిన గ్రాంట్ల నుండి కమీషను వ్యయమును భరించుటకు డ్రాయింగు మరియు డిస్‌బర్సింగ్ అధికారిగా కమీషను కార్యాలయంలోని సహాయ కార్యదర్శి వ్యవహరించవలెను.

(2) కమీషను, ఈ చట్టము క్రింది కృత్యములను నిర్వర్తించుటకు తాను సబబని తలచునట్టి మొత్తములను ఖర్చుపెట్టవచ్చును. మరియు అట్టి మొత్తములను ఉపపరిచ్ఛేదము (1)లో పేర్కొనిన గ్రాంట్లనుండి చెల్లించదగు ఖర్చులుగా పరిగణించవలెను.

లెక్కలు మరియు ఆడిటు.

14. (1) కమీషను సరియైన లెక్కలను మరియు వాటికి సంబంధించిన ఇతర రికార్డులను నిర్వహించవలెను. మరియు ఆంధ్రప్రదేశ్ అక్కౌంటెంటు జనరలుతో సంప్రదించిన మీదట ప్రభుత్వము ఆయా సమయములందు విహితపరచునట్టి ప్రరూపములో వార్షిక లెక్కల వివరణను తయారుచేయవలెను.

(2) ఆంధ్రప్రదేశ్ అక్కౌంటెంటు జనరలు తాము నిర్దిష్టపరచునట్టి అంతరావధులలో కమీషను లెక్కలను ఆడిటు చేయవలెను. అట్టి ఆడిటుకు సంబంధించి అయిన ఏదేని ఖర్చును ఆంధ్రప్రదేశ్ అక్కౌంటెంటు జనరలుకు కమీషను చెల్లించవలెను.

(3) ప్రభుత్వ లెక్కల ఆడిటుకు సంబంధించి సాధారణముగా ఆంధ్రప్రదేశ్ అక్కౌంటెంటు జనరలు కలిగి ఉండు హక్కులు, విశేషాధికారములు మరియు ప్రాధికారములనే ఈ చట్టము క్రింద కమీషను లెక్కల ఆడిటుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ అక్కౌంటెంటు జనరలు మరియు అతనిచే నియమించబడిన ఏ వ్యక్తియైనను అట్టి ఆడిటుకు సంబంధించి కలిగి ఉండవలెను. మరియు ప్రత్యేకించి పుస్తకములు, లెక్కలు, సంబంధించిన ఓచర్లు, ఇతర దస్తావేజులు మరియు పత్రములను దాఖలు చేయవలసినదని డిమాండు చేయుటకును, కమీషను యొక్క ఏవేని కార్యాలయములను తనిఖీచేయుటకు హక్కు కలిగిఉండును.

వార్షిక నివేదిక.

15. కమీషను, ప్రతి ఆర్థిక సంవత్సరమూ గత ఆర్థిక సంవత్సరమునందలి తన కార్యకలాపాల గురించి పూర్తి వివరములతో ఆయా సమయములందు విహితపరచబడునట్టి రీతిలోను అట్టి ప్రరూపములోను మరియు అట్టి కాలములోపల నివేదికను తయారుచేసి, దాని ప్రతినొకదానిని ప్రభుత్వమునకు పంపవలెను.

16. 10వ పరిచ్ఛేదము క్రింద కమీషను ఇచ్చిన సలహాపై తీసుకొనిన చర్యలు జ్ఞాపన మరియు ఏవేని అట్టి సలహాపై అంగీకరించనివి ఏవైన ఉన్నచో వాటి కారణముల వివరణతోపాటు వార్షిక నివేదికను మరియు ఆడిటు నివేదికను ప్రభుత్వము శాసనమండలి సమక్షమున ఉంచవలెను. వార్షిక నివేదిక మరియు ఆడిటు నివేదికను శాసనమండలి సమక్షమున వుంచుట.

## అధ్యాయము - 5

## వివిధ విషయములు

17. కమీషను యొక్క ఛైర్‌పర్సను, సభ్యులు మరియు ఉద్యోగులు భారత శిక్షాస్మృతి లోని 21వ పరిచ్ఛేదపు అర్థములో పబ్లిక్ సేవకులుగా భావింపబడవలెను. పబ్లిక్ సేవకులు. 1860లోని 45వ కేంద్ర చట్టము.

18. (1) ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా, ఈ చట్టపు అన్ని లేక ఏవేని కొన్ని నిబంధనలను నెరవేర్చుటకు నియమములు చేయవచ్చును. నియమములు చేయుటకు అధికారము.

(2) ప్రత్యేకించియు, పైన చెప్పిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము లేకుండాను అట్టి నియమములు, ఈ క్రింది అన్నింటికిని లేక వాటిలో వేటి విషయములకొరకైనను నిబంధనలు చేయవచ్చును, అవేవనగా:-

(ఎ) 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) క్రింద ఛైర్‌పర్సన్ మరియు సభ్యులకు మరియు 6వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) క్రింద అధికారులకు మరియు ఇతర ఉద్యోగులకు చెల్లించవలసిన జీతబత్తెములు, ఇతర సేవా షరతులు మరియు నిబంధనలు;

(బి) 14వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద నిర్వహించవలసిన వార్షిక లెక్కల వివరణ యొక్క ప్రరూపము;

(సి) 15వ పరిచ్ఛేదము క్రింద వార్షిక లెక్కల వివరణను తయారు చేయవలసిన ప్రరూపము మరియు సమయము;

(డి) ఆయా సమయములందు విహితపరచబడవలసిన లేక విహితపరచబడదగిన ఏదేని ఇతర విషయము.

(3) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును దానిని చేసిన వెంటనే అప్పుడు రాష్ట్ర శాసనమండలి సమావేశమునందున్నచో ఆ సమావేశములోను, అది సమావేశములో లేనిచో వెనువెంటనే వచ్చు సమావేశములోను, దాని సమక్షమున మొత్తము పదునాలుగు దినముల కాలావధిపాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే సమావేశములో గాని వరుసగావచ్చు రెండు సమావేశములలోగాని చేరియుండవచ్చును. అట్లు దానిని ఉంచిన సమావేశమునగాని దాని తరువాతి సమావేశము ముగియు లోపల శాసనమండలి ఆ నియమములో ఏదేని మార్పుచేయుటకు లేక ఆ నియమమును రద్దు చేయుటకు అంగీకరించినచో, ఆ మార్పు లేక రద్దు అధిసూచించబడిన తేదీ నుండి, ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపంలో మాత్రమే అమలు కలిగియుండును లేక సందర్భానుసారముగా రద్దగును. అయినప్పటికినీ, ఏదేని అట్టి మార్పుగాని లేక రద్దుగాని ఆ నియమము క్రింద అంతకు పూర్వము చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

చిక్కులను తొలగించుటకు అధికారము.

19. (1) ఈ చట్టము యొక్క నిబంధనలను అమలుపరచుటలో ఏదేని చిక్కు ఏర్పడినచో, అధికారిక గెజెటులో ప్రచురించబడిన ఉత్తరువు ద్వారా ప్రభుత్వము, ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేకుండా ఆ చిక్కును తొలగించుటకు అవసరమని లేక ఉపయుక్తమని తమకు తోచునట్టి నిబంధనలను చేయవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి ఉత్తరువును అది చేయబడిన తరువాత వీలైనంత త్వరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సమక్షమున ఉంచవలెను.

రద్దు మరియు వ్యావృత్తులు.

1993లోని 20వ చట్టము.

20. (1) ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కమీషను చట్టము, 1993 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

1891లోని 1వ చట్టము.

(2) ఆ విధంగా రద్దు చేయబడినమీదట ఆంధ్రప్రదేశ్ సాధారణ ఖండముల చట్టము, 1891లోని 8 మరియు 18 పరిచ్ఛేదముల నిబంధనలు వర్తించును.

## ఉద్దేశాలు - కారణాలు

ప్రభుత్వము వెనుకబడిన తరగతులవారి పురోగతికి మరియు వారి యొక్క సాధికారతకు కృతనిశ్చయముతో ఉన్నది. అందుచేత శాశ్వత ప్రాతిపదికన పారదర్శకంగా లక్ష్య సాధనకు గాను పని చేసే విధంగా పటిష్టమైన బిసి కమీషన్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వము ప్రత్యేకశ్రద్ధ చూపుతున్నది.

ఈ కొత్త విధానము వలన సదరు కమీషన్ ఎటువంటి అంతరాయములు లేకుండా, నిరంతరాయంగా పనిచేయడానికి వీలవుతుంది.

వెనుకబడిన తరగతుల వారి సాధికారతకు మరియు అభివృద్ధికి సంబంధించిన అన్ని విషయములతో ఉండే విధంగా బిసి కమీషన్ యొక్క పరిధిని విస్తృతపరచడం జరుగుతుంది. కుల ధ్రువీకరణ పత్రాల జారీ గ్రూపు మార్పులు వంటి వాటివల్ల సమస్యలు వివిధ రకాలుగా ఉంటాయి. వెనుకబడిన తరగతుల వారిలో అత్యంత దీనావస్థలో ఉన్న వారిని గుర్తించేందుకు రీగ్రూపింగు జరపడం అవసరమవుతుంది. పైగా, ఈ తరగతి వారిపై జరిగే అఘాయిత్యాలు ఎంతగానో ఉన్నాయి. వీటన్నింటిని ఈ నూతన విధానం వలన నివారించడానికి వీలవుతుంది.

కొత్త శాసనం ద్వారా జరిపే పరిపాలన వెనుకబడిన తరగతుల వారిలో విశ్వాసాన్ని పెంపొందించి వారికి అన్ని రంగాలలో తగిన భద్రతను చేకూర్చడానికి దోహదపడగలదు.

పై లక్ష్యాలను సాధించడానికి ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.

ఎమ్. శంకర నారాయణ,
వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి.

## ఆర్థిక వివరణ

ఈ ప్రతిపాదన, వెనుకబడిన తరగతుల సమగ్రాభివృద్ధి మరియు ప్రయోజనము కొరకు ప్రస్తుతమున్న చట్టమును తగు రీతిగా రద్దు చేస్తూ వెనుకబడిన తరగతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషను, 2019 అనే ఒక కొత్త చట్టమును వెలువరించుటకు సంబంధించినది.

ఆర్థిక, అకౌంట్లు మరియు ఆడిటు, అధ్యాయము-4లో ప్రభుత్వముచే గ్రాంట్లు - ఖండము 13(1) క్రింద ప్రభుత్వము, ఇందు కోసం చట్టము ద్వారా రాష్ట్ర శాసనమండలిచే చేయబడిన తగిన వినియోజనము తరువాత, ఈ చట్టపు ప్రయోజనం నిమిత్తం వినియోగించబడుటకు ప్రభుత్వము ఉచితమని భావించునట్టి ద్రవ్య మొత్తములను గ్రాంట్ల రూపములో కమీషనుకు చెల్లించవలెను. 2019-20 ఆర్థిక సంవత్సరమునకు గాను ఏ.పి. బిసి కమీషనుకు రూ,1,49,94,000/-లను ప్రభుత్వము సమకూర్చినది.

ఎమ్. శంకర నారాయణ,
వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1(3), 18 మరియు 19 అందులో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీ చేయడానికి మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చడానికి ప్రభుత్వానికి ప్రాధికారమిచ్చుచున్నది. ఆ విధముగా చేయబడిన నియమములు లేక అధిసూచనలు చాలా వరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయాలకై ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి సమక్షములో ఉంచవలెను. మరియు అవి శాసనమండలిచే ఏదేని మార్పునకు లోనై ఉండును. ప్రదత్త శాసన నిర్మాణానికి సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయాల కొరకు ఉద్దేశించబడినవి.

ఎమ్. శంకర నారాయణ,
వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్‌లో అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతులు కానట్టి వెనుకబడిన తరగతుల కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషను బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన మీదట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

ఎమ్. శంకర నారాయణ,
వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌చార్జి).

---x---

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.